క్లుప్తంగా

28 నుంచి ఏపీజీవీబీ సేవలకు అంతరాయం

విజయనగరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) సేవలు ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు నిలిపివేయనున్నట్లు ఆ బ్యాంక్ విజయనగరం రీజనల్ మేనేజర్ డి.రామకృష్ణరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న బ్యాంక్ విభజనలో భాగంగా ఈ అంతరాయం ఏర్పడుతున్నట్లు వెల్లడించారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన కార్యకలాపాలను విభజిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు బ్యాంక్ సేవలు, ఏటీఎం, ఆన్‌లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంక్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి తిరిగి యథావిధిగా బ్యాంక్ సేవలు కొనసాగుతాయని చెప్పారు. ఖాతాదారులు సహకరించాలని కోరారు.

పుష్పాలంకరణలో వేంకటేశ్వరస్వామి



ప్రత్యేక పూల అలంకరణలో ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ శ్రీక్షేత్రంలో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రధానార్చకుడు చామర్తి రమేష్ ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

వెంకన్నకు పండ్ల నివేదన..



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

విజయనగరం టౌన్: నగరంలోని బాబామెట్ట శివపంచాయతన ఆలయంలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామిని శనివారం వివిధ రకాల ఫలాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేకువజామున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరిశీలన..



వరి పనలను పరిశీలిస్తున్న కర్రోతు బంగారాజు, తదితరులు

పూసపాటిరేగ: పూసపాటిరేగ మండలంలోని అల్లాడపాలెం గ్రామంలో తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు తడిచిన వరి పనలను ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, తదితరులు శనివారం సాయంత్రం పరిశీలించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి కె. నీలిమ, ప్రజా ప్రతినిధులు మహంతి చిన్నంనాయుడు, తదితరులున్నారు.

రాత మార్చిన నేత... జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు

- వాడవాడలా జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం
- కేక్ కట్ చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు
- హోరెత్తిన జై జగన్.. జైజై జగన్ నినాదాలు
- జోరుగా సేవా కార్యక్రమాలు



పూసపాటిరేగ: కొవ్వాడలో జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



పూసపాటిరేగ: వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న అప్పలనాయుడు, తదితరులు



నెల్లిమర్ల రూరల్: రామతీర్థం రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ, నాయకులు, కార్యకర్తలు



భోగాపురం: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డికి కేక్ తినిపిస్తున్న సచివాలయ మండల కన్వీనర్ బైరెడ్డి ప్రభాకరరెడ్డి



డెంకాడ: కేక్ కట్ చేస్తున్న కనకసింహాచలం, తమ్మునాయుడు, కోటినాయుడు, తదితరులు

నెల్లిమర్ల రూరల్: తన ఐదేళ్ల పాలనలో పేద ప్రజల తలరాత మార్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయనగరం, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో జగనన్న జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. జగనన్న పుట్టినరోజు సందర్భంగా రామతీర్థం సీతారామస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి రూ. ఐదు వేలు విరాళంగా ఇచ్చారు. అనంతరం బడ్డుకొండ మాట్లాడుతూ.. పేదప్రజలకు సంక్షేమ పాలన అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. మాయ మాటలు చెప్పి అధికారాన్ని చేజిక్కుంచుకున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కొద్ది నెలల్లోనే చతికలపడిందని ఎద్దేవా చేశారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గదల సన్యాసినాయుడు, అంబళ్ల శ్రీరాములనాయుడు, చిక్కాల సాంబశివరావు, మత్స సత్యనారాయణ, దంతులూరి గిరిబాబు, పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, కారుకొండ కృష్ణ, రేగాన శ్రీనివాసరావు, గుంటమాని ఉమ, రేవళ్ల శ్రీనివాసరావు, కర్రోతు వెంకటరమణ, కంచరాపు రాము, రాంబార్కి రామారావు, లెంక గోవింద, నడుపూరి పరిసినాయుడు, మత్స శ్రీనివాసులనాయుడు, రెడ్డి సత్యనారాయణ, అప్పలనాయుడు, జమ్ము అప్పలనాయుడు, నల్లి శ్రీను, రాజినాయుడు, దవళ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

• పూసపాటిరేగలో..

పూసపాటిరేగ: మండల కేంద్రంతో పాటు కొవ్వాడలో జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కొవ్వాడలో ఎంపీటీసీ సభ్యురాలు చందక వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు చందక సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గ్రామానికి చెందిన చందక శ్రీను, దేబార్కి అప్పారావు, చందక శివ, కొవ్వాడ చిన్నారావు, పి.రమేష్, తదితరులున్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లాడ రమేష్, ఎన్.సత్యనారాయణరాజు, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, దాడిశెట్టి త్రినాథరావు, కొయ్య ఎల్లన్నరెడ్డి, కొత్తకోట శ్రీరాములు, గుజ్జు సురేష్‌రెడ్డి, టొంపల సీతారాం, ఇజ్జురోతు రామునాయుడు, ఎడ్ల రామకృష్ణ, ఎంకే మోహన్, కోరాడ మహేష్, శాంతాటి శ్రీనివాసరావు, రవుతు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

• పేదల అభ్యున్నతే ధ్యేయం..

భోగాపురం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగించారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఉప్పాడపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 52 కిలోల భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అమటాం రావివలస సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

• డెంకాడలో..

డెంకాడ: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో డెంకాడ పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రొంగలి కనకసింహాచలం, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డెంకాడ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కోరాడ కోటినాయుడు, సర్పంచ్‌లు పతివాడ గౌరి, లెంక లక్ష్మణరావు ,గూడెల విష్ణు, వైఎస్సార్‌సీపీ నాయకులు బడ్డుకొండ చిన్న, బమ్మిడి వెంకటరమణ, పతివాడ కృష్ణవేణి, మండల సత్యం, బడుకొండ రామునాయుడు, పాండ్రంకి ఆదినారాయణ, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

• ఘనంగా..

విజయనగరం: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. పార్టీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు ఆధ్వర్యంలో నగరంలో కొలువుదీరిన పైడితల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎస్‌వీవీ రాజేష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సంగంరెడ్డి బంగారునాయుడు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గదుల సత్యలత, పార్టీ నాయకులు బోడసింగి ఈశ్వరరావు, బొంగ భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ఆధ్వర్యంలో ధర్మపురిలోని సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 42 మంది రక్తదానం చేశారు. అనంతరం విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో గల ఏబీసీడీ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే చెవిటి, మూగ, అంధుల పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందజేశారు. కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సభ్యులు శివ, జగదీష్, సాయి, రామకృష్ణ, దక్షిణామూర్తి, పవన్, అశోక్ , రాము, ఆనంద్, సాయి, కృష్ణ, డాక్టర్ శీను, తదితరులు పాల్గొన్నారు.

• కుప్పిలివీధిలో ...

వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో 21వ డివిజన్ పరిధిలో కుప్పిలి వీధిలో ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మంది పిల్లలకు పుస్తకాలు, పలకలు , స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రౌతు భాస్కర్ రెడ్డి, నగర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం కార్యదర్శి చుక్కా సాయినాథ్ రెడ్డి, బూరి హరీష్ కుప్పిలి శ్రీను, రౌతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

• సారిక, రీమాపేటలో..

విజయనగరం రూరల్: మండలంలోని సారిక, రీమాపేట, తదితర ప్రాంతాల్లో వైస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, రీమాపేట గ్రామ సర్పంచ్ కోరాడ రాకేష్, ఇరు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

• ఘనంగా..

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీలోని జరజాపుపేటలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్థానికులు బిర్యానీ ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, పార్టీ నాయకులు నల్లి శ్రీను, తమ్ము నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, మద్దిల వాసు, కనకల హైమావతి, పెనుమత్స అప్పలరాజు, మన్యపురి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం: జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



విజయనగరం: వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సిరిసహస్ర, తదితరులు



విజయనగరం: కుప్పిలివీధిలో చిన్నారులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు



విజయనగరం రూరల్: రీమాపేటలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు



నెల్లిమర్ల: జరజాపుపేటలో కేక్‌కట్ చేస్తున్న పార్టీ నాయకులు

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



విజయనగరం అర్బన్: విజేతలతో ముఖ్యఅతిథి డాక్టర్ జీపీ కల్యాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ సాయిదేవమణి



నెల్లిమర్ల: గణిత మేళాను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ పగడాలమ్మ

విజయనగరం అర్బన్: సత్య డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఒక రోజు ముందుగా శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంఆర్ అటానమస్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీపీ కల్యాణి మాట్లాడుతూ.. గణితంలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ సాయిదేవమణి, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి. సూరపునాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డైట్‌లో..

నెల్లిమర్ల: ఉపాధ్యా శిక్షణ సంస్థలో ప్రిన్సిపాల్ జి. పగడాలమ్మ ఆధ్వర్యంలో జాతీయ గణిత, ధ్యాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గణిత, ధ్యాన మేళాను ప్రారంభించడంతో పాటు విద్యార్థుల ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె. రామకృష్ణారావు, అధ్యాపకులు పి. రవికుమార్, కె. సూర్యారావు, మాతా రామకృష్ణ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీ, మండల పరిధిలో ఖాళీగా ఉన్న 11 చౌకధరల దుకాణాల డీలర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీఎస్‌డీటీ శంకరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలోని సముద్రపు వీధి, మొండి వీధి, ఎస్సీ కాలనీల్లో డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే రూరల్ మండల పరిధిలో పెద బూరాడపేట, పెద బూరాడపేట-2, మొయిద విజయరాంపురం-2 (నారాయణ పట్నం), బొప్పడాం-2 (బుచ్చన్న పేట), ఏటీ అగ్రహారం, అలుగోలు ఎస్సీ కాలనీ, సతివాడ చౌకధరల దుకాణాలకు డీలర్ల పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 26 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఇంటర్ ఉత్తీర్ణత సాధించి, స్థానికులై ఉండాలని చెప్పారు. జనవరి 5న రాత పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

సీతం కళాశాలలో ముగిసిన సదస్సు



వర్క్‌షాప్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

విజయనగరం అర్బన్: గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు 'కేటీయూ – ఉత్పత్తి రూపకల్పన' అనే అంశంపై ఆరు రోజులుగా నిర్వహించిన సదస్సు శనివారంతో ముగిసింది. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో ట్రైనర్ ప్రసన్నలక్ష్మి వివిధ పరికరాలు, విడిభాగాల పనితీరును వివరించారు. సత్యగ్రూప్ సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ.. మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ సదస్సు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, మెకానికల్ విభాగాధిపతి వెంకటలక్ష్మి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాప్

సీతం ఇంజినీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (కంప్యూటర్ సైన్స్) విభాగం ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, ఇటువంటి వర్క్‌షాపుల వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ రచించిన 'పార్లమెంట్‌లో నవ్యాంధ్ర' అనే పుస్తకాన్ని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ఉదయం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల 25 పార్లమెంట్ నియోజకవర్గాల ఫలితాలపైన సమగ్ర విశ్లేషణతో కూడిన పుస్తకం బాగుందని మంత్రి రచయితను అభినందించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు. – విజయనగరం

పరామర్శ..



నెల్లిమర్ల మండలంలోని దన్నానపేట ఎంపీటీసీ సభ్యురాలు తర్లాడ జయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు తర్లాడ దుర్గారావు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు శనివారం పరామర్శించారు. దుర్గారావు తండ్రి తర్లాడ రామన్న ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గ్రామానికి చేరుకుని దుర్గారావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, సీనియర్ నేతలు మత్స సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, సర్పంచ్ అంబళ్ల కిరణ్, నాయకులు రేగాన శ్రీనివాసరావు, జమ్ము అప్పలనాయుడు, మత్స శ్రీనివాసులనాయుడు, తదితరులున్నారు. – నెల్లిమర్ల రూరల్

నీటిలోనే వరి పంట



డెంకాడ: గుణుపూరు ప్రాంతంలో నీట మునిగిన వరి పనలు



డెంకాడ : పొలాల్లో తడిచిన వరి కుప్పలు



విజయనగరం రూరల్: కొండకరకాం గ్రామంలో నీటమునిగిన వరిచేను



విజయనగరం రూరల్: జొన్నవలసలో పొలాల్లోకి చేరిన వర్షపునీరు

డెంకాడ: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో సాగు చేసిన వరి పంట పూర్తిగా దెబ్బతింది. పొలాల్లో వర్షపు నీరు చేరడంతో కోసిన వరి పనలు తేలియాడుతున్నాయి. అలాగే కొంతమంది రైతులు పొలాల్లోనే వరి కుప్పలు పెట్టినప్పటికీ, బాగా తడిచిపోవడంతో ధాన్యం రంగు మారిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

ఆందోళనలో అన్నదాత..

విజయనగరం రూరల్: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వరిపంట నీట మునిగింది. కళ్ల ముందే పంట నాశనం కావడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మండలంలోని కొండకరకాం, గాజులరేగ, జొన్నవలస గ్రామాలలో వరి పనలు పూర్తిగా తడిచిపోయాయి. సుమారు పది హెక్టార్లలో వరి పంట నాశనమైనట్లు రైతులు చెబుతున్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

- దళిత ఆదివాసీ సంఘాల డిమాండ్



నిరసన తెలియజేస్తున్న దళిత, ఆదివాసీ సంఘాల నాయకులు

విజయనగరం ఫూల్‌బాగ్: కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో అంబేడ్కర్‌ను అవమానిస్తూ మాట్లాడడం తగదని, వెంటనే ఆయన రాజీనామా చేయాలని దళిత ఆదివాసీ ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. చిట్టిబాబు మాట్లాడుతూ.. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. అమిత్ షాపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ ప్రజా ప్రతినిధుల సమాఖ్య కన్వీనర్ కింతాడ రవి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు జొన్నాడ చిన్నారావు, దళిత స్త్రీ శక్తి ప్రతినిధి వి.రమ్య, అంబేడ్కర్ సంఘ నాయకులు తొడిపురి చిన్నయ్య, డీబీఎస్‌యూ చీపురుపల్లి కన్వీనర్ మొందూరు పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.